


# విచిత్ర గార్హస్థ్యం

ఓగేటి ఇందిరాదేవి

ఎర్రబారుతున్న చెక్కిళ్లతో సూర్యుణ్ని ఆహ్వానిస్తున్న తూర్పుదిక్కు స్వాధీనపతికను తలపింపజేస్తూంది. ఎదురింట్లో వేపచెట్టు మీద కాకులు గోల మొదలుపెట్టాయి. కోయిల కూడా ఉండి వుండి "కుహూ" అంటున్నది ఎక్కణ్నించో.

వీధి అరుగు చివర కూర్చుని దంతధావనం సాగిస్తున్న అరవయ్యేళ్ల సుబ్రమణ్యం ముసిముసిగా నవ్వుకుని "కావుడూ! కావుడూ!" అని పిల్చాడు.

"వస్తున్నా, వస్తున్నా. ఏం కొంప మునిగింది? తెల్లారింది మొదలు 'కావుడూ, కావుడూ' అని ఒకటే గావుకేకలు, మనిషికి ఊపిరాడనీయకుండా!" అంటూ విసవిసా వచ్చింది కామేశ్వరమ్మ. ఆవిడ కూడా అరవయ్యోపడిలో పడింది. కాసె ఎగగట్టిన ఎర్రనిచీర, వెండిదారంలా మెరుస్తున్న జుట్టుతో పెట్టినకొప్పు, ముడతలు పడుతున్న నుదుటిమీద పావలా కాసంత కుంకుమబొట్టు, కాళ్లకు కడియాలు, గొళ్లెపు గొలుసులూ, వీటితో పార్వతీదేవి భూలోకానికి వస్తే ఇలాగే వుంటుందేమో అనిపిస్తుంది.

"అది కాదే ముసలీ! అప్పుడే వసంతకాలం వచ్చేసింది చూశావా?" ముఖం కడిగేసుకుని భార్య చెంగుపెట్టి తడివొత్తుకుంటూ అన్నాడు సుబ్రమణ్యం.

చెంగు లాక్కుని "బావుంది సరసం! ఎన్నేళ్లు వచ్చినా బుద్ధిపోలేదు" అని ఇంట్లోకి వెళ్లిపోయింది ఆవిడ. వెళ్లి నవ్వుకుంది.

మళ్లీ అంతలోనే కేక, "ఏమేవ్! గోంగూర అమ్మొచ్చింది, డబ్బులు పట్రా!" అని.

"పాడు గోంగూర! ఈ వయసులో ఒంటికి పడదంటే వినిపించుకోరు, ఖర్మ! వీధి అరుగుమీద కూర్చుని పొద్దస్తమానం పాడుబేరాలు!" అని రుసరుసలాడుతూ డబ్బులూ, చేటా పట్టుకువచ్చి బయటపడేసింది. ములక్కాడల కేక చెవిన పడింది. "ఇదుగో ఏమండోయ్! ఆ గోంగూర వద్దు కానీ ములక్కాడలు కొందాం. పప్పుపులుసులో వేస్తాను. మహా ఘుమఘుమలాడతాయి" అన్నది ప్రసన్నంగా.

"అదేం కుదరదు. ఇవాళ గోంగూర వండవలసిందే!" ముసలాయన భీష్మింపు.

"వండను గాక వండను! ఓ ములక్కాడలూ! ఇలా రా!" ముసలావిడ బెదిరింపు.

"అర్ధణా గోంగూర పెట్టవే లక్ష్మీ! ఇది గాకపోతే దీని తలలో జేజెమ్మ వండుతుంది" మూతి బిగించాడు సుబ్రమణ్యం.

కాసేపటికి ఆవిడ ములక్కాడలు పుచ్చుకుని, ఆయన గోంగూర తీసుకుని లోపలికెళ్లిపోయారు.

గోంగూర గంప నెత్తిమీదకెత్తుకుంటూ "అదేటి సన్యాసి మావా! ఈళ్లిద్దరూ ఎప్పుడూ గయ్‌గయ్‌న పోట్లాడుకుంటారుగానీ మామూలుగా అసలు మాట్లాడుకోరేం?" అన్నది లక్ష్మి.

కిసుక్కున నవ్వాడు ములక్కాడల..సన్యాసి. "అదంతేలెహే! మనువాడితేగానీ మనక్కూడా తెలవదు" అన్నాడు.

తొమ్మిదిగంటలకల్లా భర్తకు అన్నం వడ్డించి విసురుతూ కూర్చుంది కామేశ్వరమ్మ.

"ముల్కకాడలు లేతవేనే! పులుసు కమ్మగా వుంది" అని మెచ్చుకున్నాడాయన.

"గోంగూర మరీ బావుందండోయ్! ఇంత పులుపు వుందనుకోలా కూరలో!" అని కామేశ్వరమ్మ మెచ్చుకుంది. సుష్ఠుగా భోంచేసి, బ్రేవ్‌న తేనుస్తూ, మధ్యగదిలోకి వచ్చి పడకకుర్చీలో వాలాడు సుబ్రమణ్యం. అప్పుడప్పుడు ముక్కుపొడుం పీలుస్తూ మధ్యమధ్య భజగోవిందశ్లోకాలు పాడుకుంటూ ఆనందిస్తున్నాడు.

వంటిల్లు బాగుచేసుకుని తాంబూలం రోట్లో వేసి నూరి "ఇందండి!" అని నిష్ఠురంగా భర్తకందించి మరో పడకకుర్చీలో జార్లపడింది కామేశ్వరమ్మ. తరువాత ఆ దంపతుల మధ్య వివిధవిషయాలను గురించి విభిన్నాభిప్రాయాలు చెలరేగాయి. కాసేపు నిద్రపోయారు కూడా. అప్పుడు యాదవకులానికి ముసలం పుట్టినట్లు అనుకోకుండా ముసలాయనకి ఒక కోరిక కలిగింది. ఇహ వుండబట్టలేక అడగనే అడిగాడు, "కావుడూ! బొబ్బట్లు తినాలని వుందే!" అని.

"బుద్ధి బూరెలు తింటానంటే రాత గాడిదలు కాస్తానందట! మహ సంపాదించేవాడికన్నా చెల్లదు! బొబ్బట్లు తక్కువయ్యాయట! ఏం పెట్టి చెయ్యమంటారు?" అని తన సహజధోరణిలో జమాయించి దులిపేసింది ముసలమ్మ.

మిగతావిషయాల్లో అయితే పట్టించుకునేవాడు కాదేమో, ముసలాయన. కానీ తన సంపాదన గురించి ఎద్దేవా చేసేసరికి సహించలేకపోయాడు. "ఇంకా సంపాదించి పొయ్యాలా నీ మొహాన? మొన్నటిదాకా సంపాదించింది చాలదుటే?" అని విరుచుకుపడ్డాడు.

దానికేమీ జంకకుండా "ఔనౌను, ఇదిగో ఈ పట్టుచీర మీరు కొనిపెట్టిందే! ఈ కట్టెవంకీలు, వడ్డాణం, మీ సంపాదన పెట్టి చేయించుకున్నవే! మనం ఊగే ఈ ఉయ్యాలబల్ల మీరు తెచ్చిందేగా?

**ఈ కథను 27.3.1968 ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక సంచికలో ప్రచురించాము**

నాదే పొరపాటు" అంటూ లెంపలు వాయించుకుంది ముసలమ్మ.

ఇద్దరిలో తీసిపోయేది ఎవరు గనక? ఆ తరవాత ఉరుములతో, మెరుపులతో పెద్దగాలివాన మొదలైంది వాళ్లమధ్య.

దాని ఫలితంగా ఎప్పుడూ ఎరుగని విచిత్రం ఒకటి సంభవించింది. కామేశ్వరమ్మ సంచీ తీసుకుని పెద్దమ్మ కూతురుగారింటికి వెళ్లిపోయింది అప్పటికప్పుడు.

"అబ్బ! ఎన్నాళ్లకు వచ్చావే మా ఇంటికి? బావగారు రానిచ్చారూ?" సంతోషంతో ఆహ్వానిస్తూ అడిగింది సుందరమ్మ.

"ఏమే అమ్మాయి! నిన్ను చూడాలనిపించి తక్షణం బయలుదేరి వచ్చేశాను" కళ్లలో గిర్రున నీళ్లు తిరుగుతుండగా చెల్లెల్ని కావలించుకుంది కామేశ్వరమ్మ.

సాదరంగా లోపలికి తీసుకువెళ్లి కూచోబెట్టి చిక్కటి కాఫీ చేసి అక్కయ్య చేతికిచ్చి మళ్లీ అడిగింది "బావగారు రాలేదేం అక్కయ్యా? పెద్దతనంలో ఎక్కడుంటున్నారు? పాపం, అసలు ఆయనకి నువ్వు తప్ప ఎవరు అన్నం పెట్టినా సయించదు గదా!"

"అయ్యో! ఆయన ఇదివరకటి బావగారు కాదే తల్లీ! మారిపోయారే అమ్మా! పూర్తిగా మారిపోయారు" అని కళ్లు ఒత్తుకుంది.

ఆశ్చర్యంగా చూసింది సుందరమ్మ. ఆవిడ ఎరిగినంతవరకూ అక్కాబావలది ఆదర్శదాంపత్యం. కానీ, ఇప్పుడు...

"అవునే. నిజమే... పెద్దతనం పైబడిన కొద్దీ ఉత్తిపుణ్యానికే చిర్రుబుర్రులాడుతున్నారు. మనం ఔనన్నదానికల్లా కాదనటం, కాదన్నదానికల్లా ఔననటం... రామరామ! ఎంత సరిపుచ్చుకుందామన్నా లాభం లేకపోయిందే! విసుగెత్తిపోయి మీ ఇంటికి వచ్చాను" అన్నది కామేశ్వరమ్మ తప్పు చేసినట్లు తలకాయ వంచుకుని.

సాయంత్రం ముగిసిపోబోతున్నది.

నడివయస్సులో మట్టమధ్యాహ్నంవేళ తీక్షణకిరణాలతో లోకాన్ని వేగించిన సూర్యుడు ముసలివాడైపోయి శాంతతేజం కురిపిస్తున్నాడు. ఆయన కిరణాలు పడి వింతవింతలుగా మెరిసిమెరిసిపోతున్నాయి ఇసుకదిబ్బలు. పచ్చని పొలాన్ని రాచుకుంటూ సర్‌మని చప్పుడు చేస్తున్న గాలి. ఉత్సాహం ఉరకలు వేస్తుండగా పదాలు పాడుకుంటూ పశువులను ఇళ్లకు తోలుకుని వస్తున్న జీతగాళ్లు, నాగళ్లు భుజాన పెట్టుకుని ఆదరాబాదరా వస్తున్న రైతులు, వాళ్లలో ధర్మపత్నీదర్శనోత్సాహులైన వారు మరీ తొందరగా నడుస్తున్నారు. ఘల్లుఘల్లున కాళ్లకడియాలు మోగగా బిగించి పైట దోపి, మంచినీళ్లు తెచ్చుకుంటున్న పడుచులు కనువిందు చేస్తున్నారు.

వాతావరణం మనోజ్ఞంగానే కాక కోలాహలంగా కూడా వుంది. పాలు తీసి ఇంట్లోకి వస్తుంటే అక్కయ్య కళ్లుతుడుచుకోవటం చూసి చకితురాలైపోయింది సుందరమ్మ. సాలోచనగా తల పంకించి పాలు కుండలో పోసి, పిడకలు దానిమీద పడేసి ఇవతలికి వచ్చింది. "అక్కయ్యా! క్షీరాబ్ధి

## పగటివేషాలే స్ఫూర్తి!

ప్రముఖ విలక్షణనటుడు రాళ్లపల్లి నటన కోసమే పుట్టారనిపిస్తుంటుంది. ఎటువంటి పాత్రలోనికైనా పరకాయప్రవేశం చేసే నటుడాయన. 1972లో 'స్త్రీ' చిత్రంతో రంగప్రవేశం చేసిన రాళ్లపల్లి, అంతకుముందు నాటకరంగానుభవం గలవారు. ఆయనకు నచ్చిన ఆయన పాత్రలు, దాదాపు ముప్పయ్ చిత్రాలలోనివి. నాటకం జీవితమైతే, సినిమా పూర్తిగా నాటకమే అనే అభిప్రాయంగల రాళ్లపల్లి, "నటనలో నాకు పగటివేషగాళ్లే ఆదర్శం. వారితో చాలా రోజులు గడిపాను. వాళ్లు అనుదినం నటిస్తూనేవుంటారు. వారినుంచి నేనెంతో నేర్చుకున్నాను" అంటారు. అవార్డులు బాధ్యతలను పెంచుతాయనీ, వాటివల్ల గర్వం ఆవరించకుండా వుంటే, అవి మనిషి ఎదుగుదలకు తోడ్పడుతాయి-అంటారు కూడా. ఆయన జీవితధ్యేయం చివరిశ్వాస వరకూ నటిస్తూనే వుండాలనేదే. అలాంటి నటులు చిరకాలం వెలగాలని అందరూ కోరుకుంటారు.

ఎస్.



## బాల్యమిత్రుల చిత్రం!

ఇదేదో తెలుగు సినిమా పేరులాగుంది కదూ? కాదు. నిజంగానే బాల్యమిత్రుల చిత్రమే. స్మాల్‌బీ అభిషేక్‌బచ్చన్, రాణీముఖర్జీ, జాకీష్రాఫ్, సుష్మితా సేన్ జంటలుగా నటిస్తున్న చిత్రం పేరు 'బస్ ఇత్నా సా ఖ్వాబ్ హై'-అంటే ఓ చిన్నకల అని అర్థం. చాలాకాలంగా తాను నటుడవుదామనుకుంటున్న గోల్డిబెహల్-కచ్చితంగా బాలీవుడ్ నటి సోనాలీబెంద్రే ప్రియుడే-షారూఖ్‌ఖాన్ చిత్రం 'బాజీగర్' చూశాక దర్శకత్వం చేద్దామనుకున్నాడు. అభీని కలిస్తే అతను దర్శకుడైతే తనకు నటించడానికి అభ్యంతరం లేదన్నాట్ట. గోల్డి తండ్రి రమేశ్‌బెహల్ 70ల్లో 'ది ట్రెయిన్, జవానీ దీవానీ, కసమే వాదే' వంటి హిట్‌చిత్రాల నిర్మాత. భవిష్యత్తులో రణ్‌ధీర్‌కపూర్, జయాబచ్చన్ నటించిన హిట్‌చిత్రం 'జవానీ దీవానీ'ని అభిషేక్-కరీనలతో మళ్లీ తీస్తానంటున్నాడు గోల్డి. బాగుంది గోల్డీ! ముందు తొలిచిత్రం విడుదల కానీ!

ఎస్.



ద్వాదశినాడు కృష్ణతులసితో అప్పుడే ఎంత పెనవేసుకుని పెరిగిందో లక్ష్మీతులసి, చూశావా?" అని పిలిచింది.

దానితో మరీ కలతపడిపోయింది కామేశ్వరమ్మ. మనసున ఇదివరకు ఒకసారి ఆయన ఇంట్లో వున్న తులసి మొక్కల్ని చూసి, "కావుడూ! ఈ కృష్ణతులసిని నేనూ, ఈ లక్ష్మీతులసివి నువ్వూ!" అన్నమాట గుర్తుకువచ్చింది.

అక్కయ్యని దొడ్లోకి తీసుకువెళ్లి, తన పెంచిన పూలమొక్కలూ, అవి చచ్చిపోకుండా తను తీసుకున్న జాగ్రత్తలూ అన్నీ చెప్పటం సాగించింది సుందరమ్మ.

ఒకచోట ఆగి, "ఔనే అమ్మాయ్! ఈ రంగు చంద్రకాంతం ఎక్కడ సంపాదించావే? ఎన్ని చోట్ల వెతికినా నాకు దొరకనేలేదూ!" అంటూ ఆ చెట్టుని ప్రేమగా స్పృశించింది కామేశ్వరమ్మ. నిజానికి ఆ చంద్రకాంతమంటే సుబ్రమణ్యానికి ఎక్కువ ఇష్టం.

"నీకు కావలిస్తే నేనిస్తాలేవే. పూలు తొందరగా కొయ్యాలక్కయ్యా! మీ మరిదిగారు వచ్చేవేళ్టికి చక్కగా తయారై ఈ పూలు పెట్టుకుని రాకపోతే ఊరుకోరు" అంటూంటే విస్వెరబోయి చెల్లెలికేసి పరీక్షగా చూసింది కామేశ్వరమ్మ. తెలియకుండానే నిట్టూర్చింది.

పూచిన తంగేడులా వుంది సుందరమ్మ. నలభైయేళ్లు ఎప్పుడో దాటినా ఆవిడ మేని బంగారువన్నె తగ్గిపోలేదు. పలచని చర్మమేమో ఆ మాటలు అనేటప్పుడు చెంపలు ఎర్రబడటం స్పష్టంగా కనిపించింది. అసలు మణిశలాక లాంటి మనిషేమో మబ్బురంగు చీర మరింత అందం ఇస్తూంది. మెళ్లో మూడుపేటల చంద్రహారం, చేతులకు నాలుగు జతల బంగారం గాజులు వున్నాయి. 'ఎట్లా అయినా సుందరి అదృష్టవంతురాలు, పెట్టిపుట్టింది' అనుకుంది.

"ఏమిటే అక్కయ్యా, అట్లా చూస్తున్నావు?" అన్నది సుందరమ్మ.

"ఏం లేదు, నీ పక్కన నేను నుంచుంటే దిష్టిబొమ్మలా వున్నాను కదే. నల్లపూసలోకి తెల్లపూస లేకుందే!" అనేసింది.

జాలిగా నిట్టూర్చింది సుందరమ్మ. "ఎంత మాటన్నావే అక్కయ్యా? సారెచీరలూ, నగలూ సతికి కా విల భూషణములు అన్న సంగతి తెలియదటే నీకు మటుకు? నిజమైన సంపద నీది. ఆరుగురున్నారు కడుపున పుట్టిన బిడ్డలు. ఉన్నదంతా ఊడ్చి మగపిల్లలిద్దరికీ చదువులు చెప్పించావా? మంచిసంబంధాలు చూసి నలుగురు ఆడపిల్లలకూ పెళ్లిళ్లు చేశావా? నాకూ వుంది డబ్బు. కానీ అదే శాశ్వతమేంటే? మేమిద్దరం పోయాక మమ్మల్ని తలుచుకునేవాళ్లయినా ఉండరు గదే! ఆయనగూడా నన్ను ఎప్పుడూ గొడ్రాలివని సాధిస్తూనేవుంటారు" అన్నది బాధగా.

తలుపు తట్టిన చప్పుడు వినిపించింది అంతలోకే.

"అదుగోనక్కయ్యా! మీ మరిదిగారు వచ్చేశారు" అని గబగబా వెళ్లిపోయింది సుందరమ్మ.

దగ్గర కూర్చుని భర్తకు అన్నం పెట్టి పక్కపలుకు అందించి "రావే అక్కయ్యా! మనం అన్నం తిందాం" అని పిలిచేవరకూ తులసికోటకానుకునే కూర్చుంది కామేశ్వరమ్మ. ఆమె మనస్సులో రకరకాల ఆలోచనలు సుళ్లు తిరుగుతున్నాయి.

"మరే అక్కయ్యా! నీకిష్టమని వంకాయకూరలో అల్లం, పచ్చిమిరపకాయలూ, కొబ్బరీ తొక్కివేశాను. కందిపచ్చడి రుబ్బాను. నిమ్మకాయ చారు కాచాను. మజ్జిగలో చిటికెడు వాము వేసి పోపుపెట్టాను" అని హడావిడిగా వడ్డించేసింది చెల్లెలు.

అన్నం ముందు కూర్చుంది గానీ, అన్నం సయించటంలేదు అక్కగారికి. "అయ్యో! ఏమిటి అక్కయ్యా? అన్నం తినలేకపోతున్నావ్? మొహమంతా వాడిపోయినట్లుందసలు?" అని ప్రశ్నించి, "ఔన్లే- వెధవది, ప్రయాణమంటే మాటలామరి?" అని తనే సమాధానం చెప్పుకుంది.

ఏమనాలో తెలియక "ఊ ఊ" అన్నది కామేశ్వరమ్మ.

000

"ఇస్సు... చంపేస్తున్నారు వెధవపిల్లలు! ఆకలో ఆకలో అని ఒకటే గోల! దాత కరువులో పుట్టారల్లే వుంది. పెట్టేవాళ్లు ఎంత కష్టపడుతున్నారో అన్న ధ్యాస అక్కర్లేదు. ఇక్కడేమన్నా పోగు పోసుక్కూచున్నామా మేము? ఇటు చాకిరీ చేసుకోనా? అటు మేపుతూనే కూచోనా? ఇవతలి చెంబు తీసి అవతల పెట్టేవాళ్లు లేరు, అబ్బ!" అని దండకం చదువుతూ ఆయాసపడిపోతూ పొద్దున్నే బావిలోంచి నీళ్లు తోడుతుంది విశాలాక్షి, సుబ్రమణ్యంగారి పెద్దకోడలు.

"నువ్వు వెళ్లి పిల్లలకు చద్దన్నాలు పెట్టమ్మా. నీళ్లు నే తోడుతాను పసివెధవల్ని తిడతావు దేనికో? వాళ్లకు మటుకు ఆకలెయ్యదూ?" అంటూ వచ్చాడు, దొడ్లో పాదులు తీస్తున్న సుబ్రమణ్యం. కామేశ్వరమ్మ లేని ఇంట్లో క్షణంకూడా వుండలేక కొడుకు దగ్గరకు చేరాడాయన.

"ఎందుకెయ్యదు ఆకలి? తేరగా వస్తుంటే సరి! మీరేం నీళ్లు తోడకండి. మామగారి చేత చాకిరీ చేయిస్తూందన్న అప్రతిష్ఠ నాకెందుకు?" అంటూనే బొక్కెన అక్కడ పారేసి విసురుగా వెళ్లింది విశాలాక్షి.

చాంతాడు అందుకుంటూ ఉస్సూరుమన్నాడు సుబ్రమణ్యం. పాపం, కాముడు ఎక్కడుందో? ఎన్నడైనా బొక్కెనడు నీళ్లు తోడబోతే వంటింట్లోంచి పరుగెత్తుకుంటూ వచ్చేది. బొక్కెన లాక్కుని "మీకెందుకండీ ఈ పనులు? నేను లేనూ?" అనేది. ఏ పని చేయబోయినా అదే మాట. ఇప్పుడు తెలుస్తూంది దాని అర్థం. అతని చేతులు

వణుకుతున్నాయి అలవాటు లేకపోవడం వల్ల.

"తిన్నారుగా పీకలుమొయ్యా? బావి దగ్గర ముసలాయన వున్నారు. కాళ్లూ చేతులూ కడుగుతారు పొండి!" అని పిల్లల్ని తరిమింది కోడలు. ముగ్గురు మనవలకీ, ఇద్దరు మనవరాళ్లకీ చేతులూ, కాళ్లూ కడుగుతూ అనుకున్నాడు సుబ్రమణ్యం-"ఎప్పుడైనా బజారుకు వెళ్లి కూర తెమ్మంటేనే కావుణ్ని విసుక్కునేవాణ్ని గదా, ఇప్పుడు నాకు ఇంత శాంతం తెప్పించిన కోడలు అసాధ్యురాలే!" అని.

"ఈయన మన నెత్తికెక్కి కూచుందామనుకున్నాడు గాబోలు! ఎంత పొలం వుంటేమాత్రం ఎలా నిభాయించగలం? సామాన్యమైన తిండైతే అనుకోవచ్చు. అయినా ఈ చాకిరీ నే చెయ్యలేను బాబోయ్!" గునుపుగా అంటూ కళ్లు ఒత్తుకుంటూంది విశాలాక్షి.

"ష్! మా నాన్న వింటాడేమోనే, ఏదో పెద్దవాడు పాపం! పెద్దకొడుకునని నా దగ్గరికి వచ్చాడు" వెంకటేశం నచ్చిచెప బోయాడు.

"ఎవరికి గొప్పండీ ఆయన పెద్దవాడైతే? పాపం, అత్తగార్ని సాధించి సాధించి వెళ్లగొట్టాడు. ఈయన ధాష్టీకానికి ఆ మహాతల్లి తట్టుకోవలసిందే గానీ నావల్ల కాదు!" కోడలి గొంతు.

ధోవతి ఉతికి ఆరేసుకుని లోపలికి వెళ్లబోతున్న సుబ్రమణ్యం, కొడుకూ, కోడళ్ల మాటలు విని స్థాణువులా నిలబడిపోయాడు.

000

"అక్కయ్యా! నువ్వేమీ అనుకోనంటే ఒక మాట చెప్పనా?" కొత్తగా జంకుతూ అడిగింది సుందరమ్మ.

"చెప్పవే! ఒకటేం ఖర్మ, పది మాటలు చెప్పు. నువ్వు మాట్లాడుతున్నకొద్దీ వినాలనివుంటుంది నాకు. చిన్నప్పుడు నీకు పెద్దమ్మ సంస్కృతం నేర్పించింది కదూ? అర్థవంతంగా మాట్లాడుతావు. పెద్దనాన్న నేర్పించిన సంగీతం సార్థకమయ్యేట్లు తియ్యగా మాట్లాడతావు" నవ్వుతూ అన్నది కామేశ్వరమ్మ.

ఆపేక్షతో అక్కయ్య చెయ్యి పట్టుకుని మెల్లిగా మొదలుపెట్టింది చెల్లెలు. "మా బావగారు కాస్త కోపదారి మనిషేననుకో. కాని మనసు మంచిదే కదా! నువ్వయినా సర్దుకుపోయి వుండవలసింది! ఆయన స్వభావం తెలుసు గనుక. మనం ఆడవాళ్లం కదే, అక్కయ్యా! భర్తను విడిచిపెట్టి జీవితాంతం మరొకరి పంచన బ్రతకటం మంచిదా? నువ్వే చెప్పు! అహ! మా ఇంట్లో ఎన్నాళ్లున్నా అభ్యంతరం లేదనుకో. అన్నట్లు ఆ మధ్య నాకు జబ్బుచేసినప్పుడు మీ మరిదిగారు వంటమనిషిని పెట్టారేవ్!"

చివరిమాట విని ఉలిక్కిపడింది కామేశ్వరమ్మ. ఒంటిమీద తేళ్లూ, జెర్రులూ పాకినట్లుంది. అంటే... అంటే... ఏమిటి దాని ఉద్దేశం? చిన్నప్పుడు జీవికాజీవుల్లాగా వుండేవాళ్లం. చూసి చాలా ఏళ్లయింది గదా అని వచ్చానుగానీ, అసలు మా మురళి ఇంటికే పోదును. వాడికి నేనంటే ప్రాణం. నిజానికి ఈ మనిషి మూలంగా కాదూ ఇన్ని తిప్పలు వచ్చిందీ? భర్తను తలుచుకోంగానే ఉప్పెనలా ముంచుకువచ్చింది దుఃఖం.



"అయ్యో! అదేమిటే అక్కయ్యా? నేనేమన్నానే, అంత కష్టపెట్టుకుంటున్నావు? ఈ వయస్సులో ఒకరికొకరు తోడుగా వుంటేమంచిది గాదా అని ముసలితనంలోనే గదా!"

ఆ సాయంత్రమే తన పాతచీరలూ, రెండుమూడు రవికెలూ, చిరిగిన దుప్పటీ, మరచెంబు, కుంకుమభరిణా సంచిలో వేసుకుంది కామేశ్వరమ్మ.

దాన్ని చూసి విస్తుపోయింది సుందరమ్మ.

"మా మురళిని చూడాలనుందే!" భర్త దగ్గరికి వెళ్తున్నానని చెప్పడానికి అభిమానం అడ్డువచ్చింది కామేశ్వరమ్మకి.

"చాల్లేవే, నీ సంచీ తీసుకువెళ్లి భోషాణంలో పెట్టి తాళం వేస్తానుండు! రాకరాక మా ఇంటికొచ్చిన దానివి, అప్పుడే వెళతావుటే! అదే పోనీ, బావగారి దగ్గరికి వెళతానంటే అడ్డుచెప్పటం ధర్మం కాదుగానీ," అంటూ చమత్కరించి, "ఇంతకీ మీ కొడుకు దగ్గరికి పోదామనేనా? నేనిక్కడ నీకేం లోటు చేశానే అక్కయ్యా? నా మాటలకి కోపం వచ్చిందా?" అంటూ తహతహలాడిపోతూ అడిగింది సుందరమ్మ.

లోటు లేదే! కానీ ఏం లోటో చెప్పలేకపోయింది కామేశ్వరమ్మ. "ఛా, అదేంమాటే పిచ్చిదానా? నాకెందుకో రాత్రినించీ గుర్తుకువస్తున్నాడు. నిజం చెప్పాలంటే నీ ఇంట్లో వున్నంత చనువూ, సౌఖ్యం నా ఇంట్లోనే లేవు

## గీతరచయితకు గౌరవం లేదు!

అంటున్నారు గీతరచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి. "పాట రాయమంటే నాకు సంతృప్తికరంగా వుండేలా రాస్తాను. ప్రారంభం నుంచే నేను రాసిన పాటలు ట్రెండ్ సెట్టర్స్ అయ్యాయి. పాట చిత్రీకరణ ఎలాగున్నా నాకేమీ పరవాలేదు. పాట రాసేంతవరకే నా పని. ఆటు తరువాత ఆ చిత్రానికి సంబంధించిన రకరకాల వ్యక్తులు కల్పించుకుంటారు. నాకు సంతృప్తి కలిగితే ఫలితం వచ్చినట్లేననుకుంటాను. చిత్రం విజయం, ఫెయిల్యూర్‌లు ఆ దర్శకుడికి చెందుతాయి. మిగతాఫలితాలు ఆశించకుండా పాట రాసుకోవడం రచయితగా నా లక్షణం" అంటున్నారు సిరివెన్నెల. హిందీ టీవీసీరియల్స్ చూస్తే, ఛానెల్స్‌లో పాటలు రాసినవారి పేర్లూ, సంగీతదర్శక, గాయకుల పేర్లతోపాటుగా కనిపిస్తాయి. తెలుగులో అలా కనిపించదు. అదే తనకు బాధ కలిగించే విషయమంటున్నారు. ఇకపైనైనా కనిపిస్తాయేమో చూద్దాం.

ఎస్.

అన్నానుగానీ మరో విధంగా కాదే!" అక్కయ్య భుజం మీద ఆప్యాయంగా మృదువుగా తడుతూ అన్నది సుందరమ్మ. "నీ పెళ్లినాడు అగ్నిదేవుని సాక్షిగా, అందరు బంధువుల సాక్షిగా ప్రయాణం చెయ్యలేదుటే 'ధర్మేచ అర్థేచ కామేచ నాతిచరామి' అని! ఇన్నాళ్లూ నిక్షేపంగా చెల్లిన ఈ దాంపత్యధర్మం ఇప్పుడు ఎందుకు విచ్ఛిన్నం కావాలి? అసలు భార్యాభర్తలు పరస్పరం తోడునీడగా వుండవలసిన అవసరం

నాకు!" అన్నది పైగా.

చివరికి బలవంతాన ఒప్పుకుంది సుందరమ్మ. చేతికిస్తే అభిమానపడి పుచ్చుకోదని గడివిప్పని జరీచీర ఒకటి వుంటే దాన్ని అక్కయ్య చూడకుండా సంచీ అడుగున వేసింది. పిల్లలకివ్వమని దొడ్లో కాసిన సపోటాలు ఒక యాభై కోయించి ఇచ్చింది. అప్పటికప్పుడు ఇంత మినపసున్ని కలిపి ఉండలుకట్టి మరీ ఇచ్చింది. తెల్లవారుజామునే కామేశ్వరమ్మ ప్రయాణం. ముందుగా నిద్రలేచి

## అదేం కాదట!

జీటీవీలో ప్రసారమై దెబ్బతిని ఆగిపోయిన కార్యక్రమం 'సవాల్ దస్ కరోడ్ కా.' దానికి ఆంకర్లుగా పని చేసినవారు ప్రముఖబాలీవుడ్ నటీనటులు మనీషాకోయిరాలా, అనుపమ్‌ఖేర్. మొదట్లో బాగానే వుందనిపించినా తరువాత బిగ్‌బీని అనుకరించినందువల్లే ఆ ప్రోగ్రాం దెబ్బ తిన్నదని అంతా అన్నారు. మనీషతో ఏవో గొడవలు వచ్చాయన్నారు. దానికి అనుపమ్ సమాధానం చెప్పిన తీరు చూడండి. "ఆమెతో నాకు గొడవలేమిటీ? అందరం ఎప్పుడూ సరదాగా కలిసిమెలిసి వుంటాం. అసలు రిహార్సల్స్ చేయించమని ఎంత చెప్పినా ఎవ్వరూ వినిపించుకోనేలేదు. కొత్తగా పెళ్లయిన దంపతులు కూడా అడ్జస్టైపోవటానికి కనీసం ఏణ్నర్థం పడుతుంది కదా! దాదాపు మూడేళ్ల తరువాత మనీషను కలిశాను నేను. మరలాంటప్పుడు కలిసి పనిచేయటానికి కాస్తయినా వ్యవధి పట్టదా?" మొత్తానికి ఘటికుడే!

ఎస్.

అక్కయ్య కాళ్లకు పసుపు రాసి మొహాన బొట్టుపెట్టి పట్టంచు రవికె గుడ్డ పెట్టింది. చివరికి బయలుదేరుతూండగా కళ్లలో నీళ్లు నింపుకుని "నా బాగుకోసమే ఇంత చేశానే అక్కయ్యా! ఉగాది పండక్కి బావగారితో కలిసి మా ఇంటికి రావాలి మరిచిపోకు!" అంటూ వీడ్కోలిచ్చింది.

000

"ఇట్లా అయితే లాభం లేదండోయ్! ముందరే చెబుతున్నా, లేదా చేతులు కాలాక ఏమనుకుంటే ఏముందీ?"

భర్త కాంప్ నుంచి ఇంటికి రాగానే ఉపోద్ఘాతమేనా లేకుండా చెప్పి కాఫీగ్లాసు టేబుల్ మీద పడేసి గిరుక్కున వెనక్కు తిరిగి ఒక్క అంగలో వంటింట్లోకి వెళ్లిపోయింది మాధవి.

మురళీధరానికి చెప్పరాని ఆశ్చర్యం వేసింది. 'ఇదేమిటి, మాధవికేమైందివాళ?' అనుకుంటూ లోపలికి వెళ్లి పీటవాల్చుకుని కూచున్నాడు. కాని తుమ్మల్లో పొద్దు గూకినట్లున్న మాధవి ముఖం మాత్రం ప్రసన్నం కాలేదు. చేతులు జోడించి "దాసుని తప్పులు దండంతో సరి అన్నారు పెద్దలు. మాధవీదేవీ! నన్ను కటాక్షింపవేమి?" అన్నాడు జాలిగా ముఖంపెట్టి.



అతన్ని ఒకసారి ఎగాదిగా చూసి కిలారుమని నవ్వి "భక్తశిఖామణీ! క్షమియింపబడితివి!" అంది ఇల్లాలు. కాసేపు ఆలుమగల హాస్యాలతో నిండిపోయింది వంటిల్లు.

"ఇంతకీ అసలు కారణం సెలవిచ్చేవు కాదు!"

"తెలియనట్లు నటించకండి. మీరు కాంప్‌కెళుతూ మామగారిని రమ్మని రాయలేదూ?"

"మా నాన్ననా? నేనా? రమ్మని రాశానా? ఏమిటి మాధవీ నువ్వు?"

"ఏమో మరి, మీరు కాంపుకెళ్లగానే మామగారు వచ్చారు. మీరే రమ్మని రాశారనుకున్నాను. ఆయనంతట ఆయనే వచ్చారన్నమాట! ఏమండోయ్! ఈయనగారిని ఇంట్లో పెట్టుకుని నెలజీతంతో నేను వేగలేనండీ! ఇదేమన్నా పల్లెటూరా, పాడా, అన్నీ చవగ్గా దొరుకుతాయనుకోవడానికి? అన్నట్లు రేపు బజారుకి వెళ్లి సరుకులు పట్రావాలి రాజావారూ! లిస్టు తయారుగా వుంచాను" అంటూ లిస్టూ, మూడు సంచీలూ తెచ్చింది మాధవి.

"ఇవాళ పద్నాలుగోతారీఖు" అన్నాడు మురళీధరం. అనేటప్పుడు 'నీకుగాని మతిపోలేదు కదా?' అన్నట్లు చూశాడు.

"నాకు తెలుసు. మీ ఆశ్చర్యానికి కారణం కూడా తెలుసు. నెలకు సరిపడే సరుకులు తెప్పించుకున్నాం గదా, మళ్లీ ఇదేవిటే అనేగదూ? అంతా మామగారి మహత్యం. ఎక్కడైనా ఓ వందైనా అప్పు పుచ్చుకుని సరుకులు పట్రండి. పుత్రధర్మం నెరవేర్చద్దూ మరీ?" పలుచని చెక్కిళ్లు వెక్కిరింపుగా నవ్వుతుండగా అన్నది మాధవి.

ఎలాగో రెండు రోజులు ఊరుకున్నాడు మురళీధరం. మూడోనాడు తండ్రి దగ్గిర కూర్చున్నాడు కాసేపు. తియ్యని మాటలమధ్య పొదిగి, "నాన్నా! నువ్విక్కడ వుండటం మాకు దుర్భరంగా వుంది" అనే విషయాన్ని సూచనగా తెలియపరిచి, డ్యూటీ నెరవేర్చినవాడిలా గాలి పీల్చుకున్నాడు. అంతరాత్మను జోకొట్టి అట్లా చెప్పడం కష్టమే అయినా తప్పలేదు మరి!

కొడుకు ఉపదేశం స్పష్టంగా గ్రహించిన ముసలాయనకి తనమీద జాలివెయ్యలేదు, ప్రపంచం మీద వేసింది. "కన్నబిడ్డలు ముసలితనంలో ఏదో ఒరగబెడతారని ఉన్నదంతా వెచ్చించి చదువులు చెప్పిస్తుంది కదా ఈ పిచ్చిలోకం!" అని.

కూతుళ్లందరూ కాపరాలు చేసుకుంటున్నారు. వాళ్లిళ్లకు అసలే వెళ్లరాదు. తలదాచుకోవటానికి సొంత కొంప వుంది కదా! అక్కడికే పోయి చెయ్యి కాల్చుకోకతప్పదు. 'అయ్యో, కావుడూ! నువ్వు లేని లోటు ఏమిటో తెలుస్తున్నది. అప్పుడు నిన్నెంత వేధించుకుతిన్నాను! ముష్టిబొబ్బట్లు... వాటికోసం మహాఇల్లాల్ని నిన్ను క్షోభపెట్టాను, నేనూ పడ్డాను!' అని తపనపడుతూ అనుకున్నాడు సుబ్రమణ్యం.

"అయ్యో, అయ్యో! ఎంతపని చేశాను! సుందరి చెప్పినట్లు ఇన్నాళ్లూ అన్నీ అనుభవించి ఇపుడీ వయసులో ఆయన్ని ఒంటరిగా వదిలేసిపోవటానికి నా మనసెట్లా ఒప్పిందో! పాపం, ఆ రోజు నోరు తెరిచి అడిగారు, బొబ్బట్లు తినాలనుందని! ఇంట్లో సరుకుల్లేవు. ఇంటద్దె రాగానే చేస్తానండి-అని చెప్పకూడదూ నేను? వెధవసొమ్ముల కోసం అనవసరంగా తగాదా పెట్టుకున్నాను. అన్ని సొమ్ములకంటే నాకీ మంగళసూత్రమే పెద్దసొమ్ము!" అని వాపోయింది కామేశ్వరమ్మ.

ఇద్దరూ ఒకేసారి తారసపడ్డారు బస్‌స్టాండులో. రెండు క్షణాలు నిశ్శబ్దంగా నిలబడిపోయారు ఇద్దరికిద్దరూ! కళ్లల్లో నీటిపొరలు. వెంటనే తేరుకుని భార్య చేతిలో నుంచి సంచి లాక్కుని, "పద, పద! చోద్యం చూస్తున్నావేమిటీ? మళ్లీ వంటకు పొద్దెక్కుతుంది. నాకసలే నిస్త్రాణగా వుంది" అంటూ వెనక్కి తిరిగి చూడకుండా నడక సాగించాడు సుబ్రమణ్యం, బొమలు ముడిపడుతుండగా.

"ఉంటుంది, ఉంటుంది! ఉండదూ? మరి వండి వార్చడానికి నేను వచ్చాను గదూ? నిస్త్రాణగానూ వుంటుంది, పెద్దమనిషికి కోపమూ వస్తుంది!" విసురుగా అలా పైటచెంగు ఒకసారి జాడించి దోపుకుని విసవిసా ఆయన వెనకాలే వెళ్లింది కామేశ్వరమ్మ, మరింత కోపంగా.

యథాప్రకారంగా సంసారయాత్ర మొదలు!
నిజానికి గార్హస్థ్యజీవితం
ఎంత విచిత్రమైనది!!